# 2021-22 PRESS NOTES

## క్షేత్ర పర్యటనలు ఎంతో కీలకం



జెండా ఊపి బస్సుయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు

పురపాలకసంఘ కార్యాలయప్రాంతం (పాలకొల్లు పట్టణం), **న్యూస్‌టుడే:** విద్యార్థి దశలో క్షేత్రపర్యటనలు ఎంతో కీలకమని శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులు పోలవరం పర్యటనకు గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా హాజరై బస్సు యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. నాగమణి, అధ్యాపకులు డి. వి. ఎస్. లక్ష్మి, ఎస్. లక్ష్మీకాంతం, టి. కృష్ణ, ఎస్. పి. చాంద్, కె. వి. ఎస్. రంగారావు, ఎన్. కె. జరీనా, పి. సునీత, ఆర్. దీపిక, ఆర్. శైలజ, కె. హేమనాగమణి, పి. బాలమణికంఠ, కె. వి. తులసిదేవి, ఎం. మదన్ ఉన్నారు.

## పోలవరం సందర్శనకు డీఎన్ఆర్ కళాశాల విద్యార్థినులు

**పాలకొల్లు టౌన్, జనవరి 24 :** పోలవరం ప్రాజెక్ట్‌పై అవగాహనకు డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు 200 మంది గురువారం బస్సుల్లో తరలివెళ్ళారు. గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎన్ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ నాగమణి, అధ్యాపకులు డీవీఎస్ లక్ష్మి, ఎస్.లక్ష్మీకాంతం, టి.కృష్ణ, ఎస్పీ చంద్, కేవీఎస్ రాంగారావు, ఎస్కే జరీనా, పి.సునీత, ఆర్.దీపిక, ఆర్.శైలజ, కె.హేమనాగమణి, పి.బాలమణికంఠ, కేవీఎల్ తులసీదేవి, ఎం.మదన్, విద్యార్థినులు ఉన్నారు.

# విపత్తుల సమయంలో సేవలందించాలి


సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

**ప్రజాశక్తి - పాలకొల్లు**

స్థానిక డిఎన్ఆర్ మహిళా కళాశాలలో విపత్తుల నిర్వహణ, ప్రథమ చికిత్స, అగ్ని ప్రమాదాలపై అవగాహనకు చేపట్టిన శిక్షణ కార్యక్రమం మూడోరోజు శనివారం కొనసాగింది. యువజన సర్వీసుల శాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థినులు పలు విషయాల పట్ల అవగాహన ఏర్పరచుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ నాగమణి తెలిపారు. రెడ్‌క్రాస్ రిసోర్ పర్సన్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థినులు అవసరమైనప్పుడు తమ సేవలను ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థినులకు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా క్షేత్ర అధికారులు జి. దామోదర్, వి. నాగరాజు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డివిఎస్ఎస్ లక్ష్మీ, ఎన్ఎస్ఎస్ సభ్యులు ఎస్‌పి చరణ్, సిహెచ్ సుందర్‌సింగ్, షేక్ జరీనా బేగం, జి. శైలజ, ఇతర అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధి 50 ఏళ్లు వెనక్కి

- ఎమ్మెల్సీ అంగర
- వార్డుల్లో తెదేపా ప్రజాచైతన్య యాత్ర


ప్రజా చైతన్య యాత్రలో రామమోహన్, రామనాయుడు

**బ్రాడీపేట, కోడిగట్టు, పెద్దపోస్టాఫీసు ప్రాంతం, శ్రీరామపేట, రంగమన్నారుపేట, మఠంవీధి (పాలకొల్లు), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఎమ్మెల్సీ అంగర రామమోహన్ అన్నారు. పట్టణంలో 1నుంచి 6 వార్డుల పరిధిలో మంగళవారం తెదేపా ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామమోహన్ మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ బీసీలపై కక్ష సాధింపు చర్యతోనే శాసనసభలో మండలిని రద్దు చేస్తూ తీర్మానం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో రద్దులు, మోసాలు, బారాలే కనిపిస్తున్నాయన్నారు. అమరావతి, పోలవరం వంటివి పట్టించుకోకపోవడంతో పరిశ్రమలు వెనక్కి వెళ్లి పోతున్నాయన్నారు. పేదలకు లబ్ధి చేకూరే పింఛన్లు, రేషన్‌కార్డులు, అన్న క్యాంటీన్ వంటి పథకాలను రద్దుచేసిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. తప్పుడు విజిలెన్సు నివేదికలతో మాజీ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పితాని సత్యనారాయణలపై ఈ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బ్రాడీపేటలో దివ్యాంగురాలు తనకు పింఛన్ తొలగించడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఎమ్మెల్సీ అంగర రూ. 2 వేలు అందజేశారు. బుధవారం 13 నుంచి 19 వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లభు నారాయణమూర్తి, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరునాయుడు, మేడిశెట్టి సత్యనారాయణ, పెచ్చెట్టి బాబు, బీరక ప్రసాద్, మహ్మద్ జానీ, బేరం శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యువత కొంత సమయం సమాజ శ్రేయస్సుకు కేటాయించాలి



మాట్లాడుతున్న నెహ్రూ యువకేంద్రం జిల్లా సమన్వయాధికారి కిషోర్

**యడ్లబజారు, (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** యువత ప్రతి రోజు కొంత సమయం సమాజ శ్రేయస్సుకు, సేవలకు కేటాయించాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా సమన్వయాధికారి డి.కిషోర్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వశాఖ, ఐక్యత వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యూత్ క్లబ్ కన్వెన్షన్ అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్లబ్‌లుగా ఏర్పడి సమాజ శ్రేయస్సుతోపాటు దేశభద్రత, ఆర్థిక పురోగతికి పాటుపడాలన్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్.నాగమణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ఉన్నమట్ల కబర్ధి, అధ్యాపకులు, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్లు, అనుబంధ క్లబ్‌ల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.